# కంప్యూటర్ విజ్ఞానం అవసరం

**రేపల్లె, న్యూస్‌టుడే:** నేడు కంప్యూటర్ విజ్ఞానం అత్యవసరమని మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు పేర్కొన్నారు. స్థానిక ఎంసీఏ మందిరంలో మంగళవారం వేసవి కంప్యూటర్ శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ నిత్య జీవితంలో కంప్యూటర్ ఒక భాగంగా మారుతుందన్నారు. ప్రతి రంగంలోనూ కంప్యూటర్ వినియోగం తప్పనిసరి కావడంతో కంప్యూటర్ విజ్ఞానం కలిగి ఉంటేనే ఉద్యోగావకాశాలు లభించే పరిస్థితి నెలకొన్నదని ఆయన తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. వారిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో శిక్షకులు ఎ.సురేంద్రబాబు, నాగరాజు, ఎంసీఏ సభ్యులు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, డాక్టర్ వాసుదేవరావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, డాక్టర్ ప్రభాకరరావు, జి.హనుమంతరావు, జి.బాపారావు, వి.లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు సదాశివరాయలు, పెద్దిరెడ్డి చిన్నాబ్బాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు, పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు